# వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని కలిసిన లావనూరు

## పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్ళండి

## శ్రేణులకు దిశానిర్దేశం చేసిన జగన్మోహన్‌రెడ్డి



జగన్మోహన్‌రెడ్డిని కలిసిన లావనూరు మధు సూదన్‌రెడ్డి

పామిడి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాజకీయాల్లో గెలుపోట ములు సహజమే అని మీరంతా పార్టీ ఓటమిపై అధైర్యపడకుండా భవిష్య త్తుపై దృష్టిని కేంద్రీకరించి రాబోవు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్ళాలని వైసీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆపార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాల యంలో గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈమేరకు పామిడి జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభారాణి భర్త వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి అధినేత జగన్మోహన్‌రెడ్డిని కలిసి జిల్లాలో పార్టీ కార్యకలాపాలు ప్రత్యేకించి పామిడిలో నెలకొన్న సమస్యలను ఆయనకు వివరించారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నేతలు ఏడు నెలల క్రితం ఇచ్చిన హామీలకే దిక్కు లేదని చంద్రబాబు నాయుడు విజన్ చూస్తే ఆశ్చర్యమేస్తుందంటూ విజన్ అంటే మనిషి అభివృద్ధి బాట, ఓ పిల్లాడి 20 ఏళ్ళ భవిష్యత్తుకు వేసే అడుగులే విజన్ అలాంటి విజన్‌కు ఇదివరకే మన ప్రభుత్వం బాటలు వేసిందని ప్రభుత్వ బడులను కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా మార్చామన్నారు. మీరంతా కార్యకర్తలకు అండగా ఉంటూ వారిలో మనోస్థైర్యాని నింపాలని సూచిస్తూ మన ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలు సాధించిన ప్రగతిని క్షేత్రస్థా యిలో ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలియజేశారు. ఈనెల 27వ తేది విద్యుత్ చార్జీల పెంపు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్‌రెడ్డిని కలిసిన వారిలో పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, నాయకులు నక్కా ఓబులేసు తదితరులు ఉన్నారు.

# జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

## ఎంపి అంబికా లక్ష్మీనారాయణను టిడిపి రూరల్ కన్వీనర్

పామిడి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న ముసలిరెడ్డి.

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారా యణ జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని టిడిపి రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి కొనియా డారు. ఎంపి అంబికా లక్ష్మీనారాయణ జన్మదినోత్స వ వేడులకు పురస్కరించుకుని గురు వారం టిడిపి రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. పార్లమెంట్ సభ్యునిగా అంబికా లక్ష్మీనారాయణ తన సహచర సభ్యులను సమన్వయం చేసుకుంటూనే కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి ప్రత్యేకించి జిల్లాకు నిధుల కేటాయింపులో అలుపెరుగని కృషి చేస్తుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యకర్తలు ప్రజల సమ స్యలపై తక్షణం స్పందిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ రాజకీ యంగా ఉన్నతంగా ఎదగా లని ఆకాంక్షిస్తూ దేవుడు ఆయనకు ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని వేడుకుంటున్నట్లు ముసలిరెడ్డి వెల్లడించారు.

# డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తిరుపాల్‌నాయక్.

పామిడి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ పరిదిలోని 17వ వార్డులో రూ.7 లక్షల నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ కాలువల నిర్మాణానికి గురువా రం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తిరు పాల్‌నాయక్ భూమిపూజ చేశా రు. ఎన్నికలలోన్ల ప్రజలకు ఇచ్చిన హామీను నెరవేరుస్తూనే పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించటా నికి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కృషి చేస్తున్నా రని టిడిపి నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈకార్యక్రమంలో నగరపంచాయతీ మాజీ చైర్మె న్ గౌస్‌ఫీర, టిడిపి నాయకులు జింకల సంజీవ, వడ్డేశివ, మహమ్మ ద్‌రఫీ, బొమ్మా మోహన్, కరూరు శివశంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పొదుపుపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విద్యార్థినికి బహుమతి అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

విద్యుత్ పొదుపు, విద్యుత్ ప్రమాదాల నివారణ, తదితర అంశాలపై గురువారం పట్టణంలోని ఏపి మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన 7 మంది విద్యార్థులకు డివై ఇఇ ప్రభాకర్‌రావు, డి-1 అసిస్టెంట్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ రామాంజ నేయులు, జెఎల్‌ఎంలు మురళి, ఇజ్రాయిల్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాగునీటి సంఘం అధ్యక్షునికి ఘన సన్మానం.



సాగునీటి సంఘం అధ్యక్షులను సన్మానిస్తున్న వడ్డెర సంఘం కుల సభ్యులు.

నల్లచెరువు, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల పరిధిలోని కె.పూలకుంట గ్రామానికి చెరువుల సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోబడిన మిద్దె ఆదేప్పకు మరియు పంతులచెరువు నీటి సంఘం మెంబర్ ఎన్నికైన కుంచపు రామచంద్రకు, వల్లెపు వెంకటరమణకు వీరికి వడ్డెర సంఘం తరుపున అధ్యక్షులు దేరంగుల తిరుపాల్ ఆధ్వర్యంలలో వీరికి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి ఉత్తన్న, నియోజకవర్గం అధ్యక్షులు కుంచపు గంగరాజు, శంకర్, వడ్డెర సంఘం అధ్యక్షులు గొడ్డు వెలగల రామాంజినేయులు, సీనియర్ నాయకులు వేమయ్య, డాక్టర్ శంకర్, ఆనంద్, వల్లపు రామానుజులు, చలపతి, శివ, శ్రీనివాసులు, వీరాంజినేయులు పాల్గొన్నారు.

# హెల్త్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారులు డాక్టర్ నాగేంద్ర



ఓరువాయి ఆరోగ్య మిని సెంటర్ నందు రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా అధికారి నాగేంద్ర

నల్లచెరువు, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల పరిధిలోని ఓరువాయి, పంతులు చెరువు హెల్త్ సెంటర్లలో గురువారం జిల్లా అధికారి డాక్టర్ నాగేంద్ర తనిఖీలు నిర్వహించారు. ఓరువాయి సెంటర్ నందు ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కార్యక్రమాలపై అమలు ఎలా ఉందని ఆరా తీశారు. అందులో భాగంగా రికార్డ్స్ అయినటువంటి పేషెంట్ల వివరాలు తెలుసుకొని మలేరియా, డెంగ్యూ, బిటి, షుగర్, క్యాన్సర్, డయేరియా, కేసుల పట్ల వివరాలును అడిగి తెలుసుకున్నారు. వ్యాధి నిరోధక టికాలు, ఎలా వేయాలో అని ఏఎన్ఎంలకు తెలియజేశారు. అనంతరం పంతుల చెరువు ఆరోగ్య ఉప కేంద్రంను కూడా పరిశీలించి ఏఎన్ఎంలకు సూచనలు, సలహాలు ఇచ్చి గ్రామంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల ఎలాంటి సమస్యలను ఆరోగ్య సిబ్బంది వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. జిల్లా అధికారుల వెంట డాక్టర్ కల్పనారెడ్డి, సిహెచ్ఏఓ రామచంద్రారెడ్డి, ఆరోగ్య సహాయకులు ముస్తపా, ఎఎన్ఎంలు రోజా, కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన ఆరుద్ర శ్రీనివాసులు ఘన సన్మానం...



ఆరుద్ర శ్రీనివాసులకు సన్మానిస్తున్న జానకిరామ్

తనకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఆరుద్ర శ్రీనివాసులు డాక్టరేట్ పొందినందుకు జానకిరామ్ ప్రజా సంఘాల నాయకులు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సొంత శ్రీ సత్యసాయిజిల్లా అని తనకల్లు మండలంలోని గందోడివారిపల్లి స్వగ్రామం అని చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి చదువు కోసం నానా విధాలుగా ఇబ్బందులు పడుతూ ఉన్నత చదువులు అభ్యసించడం జరిగిందన్నారు. ఎంఏ, బిఎల్ ఎస్‌కెయూ యూని వర్శిటిలో పూర్తిచేసి అటు తర్వాత ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిలో విజయవాడలోనే అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్‌గా సేవలు అందించడం జరిగిందన్నారు. సత్యసాయి జిల్లాలో యాక్టివ్‌గా పని చేసినందుకు ఆయనను కలెక్టర్ మెచ్చి ఆయనకు ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జానకిరాము, సీనప్ప, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# 23న బహిరంగ వేలం

పెద్దపప్పూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



శ్రీఅశ్వత్థనారాయణస్వామి

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థనా రాయణ స్వామి, శ్రీచక్రభీమలి ంగేశ్వర స్వామి ఆలయానికి సంబంది ంచి 2025 జనవరి 1 నుండి ఫిబ్రవరి 28వరకు మాఘమా సం కాలానికి సంబంధించి తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కు, కొబ్బకాయలు విక్రయిం చుకొను హక్కు, కొబ్బరి చిప్పలు సేకరించుకును హక్కుకు సంబంధించి ఈ నెల 23వతేదీ సోమవారం ఉదయం 11 గంటలకు దేవస్థానం ఆవరణలో దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగవేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం తెలిపారు. తలానీలాలు ప్రోగు చేసుకునే హక్కుకు సంబంధించి లక్ష రూపాయలు, కొబ్బరికాయలు విక్రయించుకునే హక్కుకు సంబంధించి లక్ష రూపాయలు, కొబ్బరి చిప్పలు సేకరించుకును హక్కుకు సంబంధించి 50 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. అదేవిధంగా భక్తులు స్వామివారికి సమర్పించు బియ్యం బేడల విక్రయంకు సంబంధించి ఇదే రోజు ఉదయం 10.30 గంటలకు బహిరంగవేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు 10 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు. లడ్డూ ప్రసాదం విక్రయించుకును హక్కుకు సంబంధించి ఇదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు బహిరంగవేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు 50 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఇఒ తెలియచేశారు.

# అరటిపంట తెగుళ్లపై రైతులకు అవగాహన

యాడికి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండలంలోని చందన గ్రామంలో గురువారం ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి ఆధ్వర్యంలో అరటిపంట యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రేకులకుంట వ్యవసాయక్షేత్రం శాస్త్రవేత్త సుబ్రమణ్యం రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ శిగటోక ఆకుమచ్చ తెగులు వచ్చే అవకాశాలు అధికంగా వున్నాయని కావురా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**శిగటోక ఆకుమచ్చ తెగులు లక్షణాలు :** ఆకులపై మొదట సమాంతర చిన్నచిన్న పసుపురంగు మచ్చలు ఏర్పడతాయని అవి క్రమేపి పెద్దవై బూడిగ రంగుతో వుంటాయని ఈ మచ్చలు గోధుమ రంగులోకి మారి పరిమాణంలో పెద్దవై ఒకదానితో ఒకటి కలిసిపోతాయన్నారు. అనంతరం నివారణ చర్యలు ఎలా చేపట్టాలో వివరించారు. ఈ కార్యక్రమంలో చందన గ్రామ సర్పంచు గుర్రం నారాయణమ్మ, చందనలక్షుంపల్లి గ్రామ రైతులు, చందన రైతు భరోసా కేంద్రం అధికారి యతీష్, విహెచ్ఏ సోమనాథ్ పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

అమడగూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ప్రజలకు అలవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటనారాయణ

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం సమీపంలో ఎస్ఐ వెంకట నారాయణ గురు వారం వాహనాల తనిఖీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదా రులు ట్రాఫిక్ నిబంధనలు తప్ప నిసరి గా పాటించాలన్నారు. ఆర్‌సి లు, లైసెన్స్‌లు, హెల్మెట్లు కలిగి వుం డాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకు లను వాహనాల్లో తరలించ రాద ని, అతివేగం ప్రమాదకరమన్నారు. మద్యం సేవించి వాహనం నడపరా దన్నారు. కర్ణాటక మద్యం, గుట్కా అమ్మినా రవాణా చేసినా వారిపై చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ ఇంధన పొదుపుపై విద్యుత్ ఉద్యోగుల ర్యాలీ

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ర్యాలీలో పాల్గొన్న విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది

జాతీయ ఇంధన పొదుపుపై అవగాహన కల్పిస్తూ గురువారం తాడిపత్రి పట్టణంలో విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ కార్యాలయం నుండి వైఎస్ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ పొదుపు, ప్రమాదాల నివారణ పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని సూచించారు. విద్యుత్ పొదుపుపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిఇ ప్రభాకర్‌రావు, ఏఏఓ నరసయ్య, డి-1 ఏడి శ్రీనివాసరెడ్డి, డి-2 ఏఇ వీరాంజనేయరెడ్డి, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం అప్పన్నస్వామిని దర్శించుకున్న బాణా నాగేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త



బాణా నాగేశ్వర్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

సింహాచలం శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామిని గురువారం మిత్రులతో కలిసి తాడిపత్రి ఆల య మాజీ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంనప్రాంగణం నుండి కాలినడకతో రాజగోపురం ముఖ ద్వారం ద్వారా ఆలయానికి చేరు కుని స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు స్వామివారి ప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు. స్వామివారిని దర్శించిన వారిలో కొండేటి లక్ష్మీనాయుడు, శ్రీనివాసులు వున్నారు.

# యాడికిలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

## - ట్రాన్స్‌కో ఏఇ రాజారావు ఆధ్వర్యంలో ర్యాలీ

యాడికి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులు, సిబ్బంది

మండల కేంద్రంలో గురువా రం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్స వాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది పొదుపు ఆలోచనలపై ర్యాలీ నిర్వహించారు. ఇంధనం పొదుపు చేద్దాం బావితరాలకు వెలుగుని ద్దాం, మహోద్యమంగా విద్యుత్ పొదుపును తీర్చుదిద్దుదామంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. కోనరోడ్డు తహశీల్దార్ కార్యాలయం, స్టేట్‌బ్యాంకు, చింతవనం ఆంజనేయస్వామి, వైఎస్ఆర్ సర్కిల్ మీదుగా శ్రీలక్ష్మీచెన్నకే శస్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఏఇ రాజారావు మాట్లాడుతూ విద్యుత్‌ను ప్రతి ఒక్కరూ పొదుపు చేయాలని, బావి భారతావనికి సోలార్ వల్ల కలుగు ఉపయోగాలను తెలుపుతూ సోలార్ ఆవశ్యకతను వివరించారు. అంతకుముందు విద్యుత్ వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ పొదుపుపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో విశేష ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది బాష, నాగేంద్ర, విజయ్‌కుమార్, అన్సర్‌బాష, వినియోగదారులు పాల్గొన్నారు.

# వివాహవేడుకకు హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



గిఫ్ట్ అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం పెద్దపొలమడ గ్రామంలో గురువారం జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధువును ఆశీర్వదించి గిఫ్ట్ అందచేశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# మాలదారులకు కొనసాగుతున్న భిక్ష

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త



భిక్షలో పాల్గొన్న మాలదారులు

పట్టణంలోని అయ్యప్ప స్వామి, శివమాల దారులకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, ఆయన సోదరుడు సురేష్‌రెడ్డిలు చేపట్టిన భిక్ష కార్యక్రమం గురువారంకు 16వ రోజుకు చేరుకుంది. కార్తీకమా సం పురస్క రించుకుని శివమా ల, అయ్యప్పస్వామి మాల ధరించిన మాలదారులకు రమేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో శివాల యంరోడ్డులోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో భిక్ష కార్యక్రమం కొనసాగు తోంది. ఇందులో భాగంగా ముందుగా శ్రీఅయ్యప్పస్వామికి పూజలు నిర్వహించిన అనంతరం హాజరైన మాలదారులకు భోజనం వడ్డించారు. ప్రతిరోజు వందలాది మంది మాలదారులు భిక్షలో పాల్గొంటున్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన జె.సి

## - శివకేశవ కుటుంబానికి రూ.30 లక్షల పరిహారం

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

ఆదాని ఫ్యాక్టరీ ప్రమాదంలో మృతి చెందిన శివకేశవ కుటుంబానికి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అండగా నిలిచారు. యాడికి మండలం బోయరెడ్డిపల్లి ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన వారి కుటుంబాలకు న్యాయం చేయా లని కోరుతూ తాడిపత్రి ప్రభుత్వాసుపత్రి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి సిపిఐ, సిపిఎం వామపక్ష ప్రజా సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మృతి చెందిన శివకేశవ కుటుంబానికి 30 లక్షల రూపాయలు, గాయపడిన వారికి న్యాయం చేస్తామని కంపెనీ తరుపున జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జరిగిన ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత యాజమాన్యం తీసుకుంటుందని మృతి చెందిన శివకేశవ భార్యకు 10 వేల రూపాయల పెన్షన్‌తో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి జె.సి కుటుంబం అండగా వుంటుందన్నారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టాలన్నారు. విచారణకు యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. శివకేశవ దహన సంస్కారాలకు జిల్లా యంత్రాంగం తరుపున లక్ష రూపాయలు అందచేస్తున్నట్లు జె.సి తెలిపారు. బాధిత కుటుంబసభ్యులు రెండు ఎకరాల భూమి కావాలని ప్రస్తావించగా సంబంధిత అధికారులతో మాట్లాడి తగు న్యాయం చేస్తామని ఆయన హామి ఇచ్చారు.

# గుండెపోటుతో వైసిపి నాయకుడు దేవరపల్లి ఓబిరెడ్డి మృతి

అనంతపురం రూరల్, డిసెంబర్19ప్రభాతవార్త:



ఓబిరెడ్డి మృతిదేహానికి పూలమాల వేసి నివాళ్ళుర్పిస్తున్న తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి.

అనంత రూరల్ మండలం పూలకుంట గ్రామ మాజీ ఎంపిటిసి,వైసిపి సీనియర్ నాయకుడు దేవరపల్లి ఓబిరెడ్డి గురువారం గుండెపోటుతో మృతిచెందారు.ఓబిరెడ్డి మృతి చెందిన విషయంను గ్రామ వైసిపి నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాస్‌రెడ్డి తండ్రి తోపుదర్తి ఆత్మారామిరెడ్డి,గ్రామ సర్పంచ్ కాటప్పగారి కృష్ణారెడ్డి,స్థానిక వైసిపి నాయకులతో కలసి ఓబిరెడ్డి మృతిదేహానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించి మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆధైర్యపడకండి మీకు మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలసిన నీరుగంటీ నారాయణరెడ్డి.

అనంతపురం రూరల్, డిసెంబర్19ప్రభాతవార్త:



మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్చాం అందజేస్తున్న నీరుగంటీ నారాయణరెడ్డి.

మాజీ సిఎం,వైఎస్సా ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన రెడ్డిని అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి వైసిపి నాయకుడు,జగన్ అభిమాన సంఘం అధ్యక్షులు నీరుగంటీ నారాయణరెడ్డి తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో గురువారం కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మడీ అనంత జిల్లా వైసిపిమాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎంపిలు,నియోజకవర్గాల సమన్వయకర్తలు,నాయకలతో సమావేశం నిర్వహించడంజరిగిందని ఈ సమావేశానికి రూరల్ మండలం నుంచి నేను హజరై జగన్‌మోహన్‌రెడ్డిని కలసి ఆయన కు పుష్పగుచ్చాం అందజేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మండలంలోని నాయకులు,కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు,వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడం జరిగిందన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరానికే రెవిన్యూ సదస్సులు



ఉప్పరపల్లిలో రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్,డిసెంబర్19ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని రైతుల సమస్యలు పరిష్కరం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ మోహన్‌కుమార్,గ్రామ సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. గురువారం అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో రెవిన్యూ అధికారులు రెవిన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుంచి వారి సమస్యలకు గల అర్జీలను స్వీకరించారు. ఈ సదస్సులో రైతులు రస్తా,పట్టా పాసు బుక్కులో పేర్లు నమోదు,వన్ బీ,అడంగల్‌లోను పేర్లు నమోదు పై రైతులు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మిదేవి,పంచాయితీ కార్యదర్శి బాబా ఫకృద్దీన్,విఆర్ఓ,నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 19-12-2024 PM 11:01 Page 1



## ఆదర్శ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణకు ఆదర్శం

అగళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త


క్రమశిక్షణగా ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు

అగళి ఆదర్శ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణకు ఆదర్శంగా మారారు. ఆదర్శ పాఠశాలకు వెళ్లే టప్పుడు పాఠశాల సమయం పూర్తి అయ్యే వరకు ఇళ్లకు చేరే వరకు వరుసగా వెళ్లడం ఆదర్శనీయం. ఆదర్శ పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణను మండలంలోని జిల్లాలోని ఇతర ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని అలాంటి క్రమశిక్షణను, నడవడికను అలవాట్లనున నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రమశిక్షణకు కారణం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జాఫర్‌తోపాటు ఆదర్శ పాఠశాల లెక్చరర్లు, టీచర్లతోపాటు హాస్టల్ ప్రిన్సిపాల్ వినోద వీరందరికీ ఆదర్శం. వీరిని ఆదర్శంగా తీసుకుని చదువుతోపాటు నడవడికలో క్రమశిక్షణగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

అగళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త


అయ్యప్పస్వామిని పడిపూజకు ఏర్పాటు చేసిన దృశ్యం

మండల పరిధిలోని నందరాజన పల్లి గ్రామంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. పోతురాజు 18 సార్లు అయ్యప్పస్వామి మాలను ధరించి స్వామిని దర్శించుకున్నారు. వారే అయ్యప్పస్వామి పడిపూజ ఏర్పాట్లను పూర్తి చేశారు. అరటి గెలలతో 18 మెట్లతోపాటు గణేష, అయ్యప్పస్వామి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలకు అరటి గెలలతో అలంకరించి పూజలు నిర్వహించారు. నిష్టగా మాలలు ధరించిన స్వాములు పడి పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భజన కీర్తనలను పాడారు. పంచామృతాభిషేకం, మహా మంగళహారతి అనంతరం స్వామి పడిపూజకు హాజరైన భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## ఎస్సై సుధాకర్ యాదవ్‌ను సన్మానించిన కొట్టాల గ్రామ రైతులు

రామగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త


ఎస్సై సుధాకర్ యాదవ్‌ను సన్మానిస్తున్న కొట్టాల గ్రామ రైతులు

ఇటీవల పశుగ్రాసం అగ్నికి ఆహుతి అయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ భాధిత రైతు సుదర్శన్ యాదవ్‌కు ఐదు ట్రాక్టర్లపశుగ్రాసాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా మానవత్వం చాటుకున్న రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్‌ను గురువారం పామిడి మండలం జి.కొట్టాల గ్రామ రైతులు కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఎస్ఐ సుధాకర్ యాదవ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పరందామ యాదవ్, పామిడి మండలం జి.కొట్టాల గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన బాలుడు శవమై కనిపించాడు

పెనుకొండ డిసెంబర్ 19 ప్రభాతవార్త


మృతి చెందినబాలుని ఫైల్ ఫోటో


మృతి చెందిన బాలుని వెలికితీస్తున్న దృశ్యం

ఈనెల 13వ తేదీన పట్టణంలో అదృశ్యమైన అహ్మద్ అల్మార్ (4) గురువారం శవమై కనిపించాడు. బాబా ఫక్రుద్దీన్ దర్గా సమీపంలో మురుగు నీటి కుంటలో గ్రామస్తులు శవాన్ని కనుగొన్నారు . బాలుడు వారి తల్లిదండ్రులు జాఫర్ ముంతాజ్ లుతో కలిసి ఈనెల 13వ తేదీన బాబా ఫక్రుద్దీన్ ఉరుసు వచ్చారు. వీరి స్వగ్రామం కర్ణాటకలోని చిత్రదుర్గ కాగా గంధం రోజు ఉరుసు కు వచ్చిన సందర్భంగా బాలుడు కనిపించకపోయాడు. అప్పటినుండి బాలుని బంధువులతో పాటు పోలీసులు బాలుని ఆచూకీకై తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. గత వారం రోజులుగా తీవ్రంగా శ్రమించారు. తుదకు బాలుడు శవమై కనిపించడంతో సర్వత్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. ఎట్టకేలకు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. మురుగునీరు కుంటకు కంచె వేయకపోవడం వల్ల, దర్గా నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి. సంఘటనపై డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలుని మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారం రోజులుగా తమ పోలీసులు బాలుని ఆచూకీ తీవ్రంగా శ్రమించారన్నారు. బాలునిమృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించామన్నారు.

## వైసిపి పార్టీని అత్యున్నత స్థాయికి తీసుకెళ్తాం

- జగన్ను మరో మారుసీఎం చేయడమే మా లక్ష్యం
- ఒకరోజు ముందుగా జగన్ జన్మదిన వేడుకలు
- జెడ్పిటిసి డిసి అశోక్

సోమందేపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త

వైసిపి పార్టీని మరో మారుఅధికా రంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సైనికుల పనిచేస్తామని సోమందేపల్లి జెడ్పిటిసి డైనమిక్ లీడర్ డిసి అశోక్ పేర్కొన్నారు. గురువారం విజయవాడలోని తాడేపల్లి వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ను మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ తో పాటు కలిశారు. ఈ సందర్భంగా జగన్ యువనేత డిసి అశోకుని అభినందించారు. పార్టీ కార్యక్రమలపట్ల చిత్తశుద్ధిగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వైనంపై అభినందించారు. ఉషశ్రీ చరణ్ నాయకత్వంలో పెనుగొండలో పార్టీ బలోపేతానికి నడుం బిగించాలని అశోక్‌కు జగన్ కితాబ్ ఇచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని, జెమిలి ఎన్నికలు అయితే 2027 లో వస్తాయని, లేనిపక్షంలో 2029 ఎన్నికలకు ఇప్పటినుంచి సన్నాహాలు ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా డిసి అశోక్ మాట్లాడుతూ ప్రియతమా మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలను ఒకరోజు ముందుగానే ఈనెల 20న మండల కేంద్రమైన సోమందపల్లి లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి, శ్రీఆంజనేయస్వామిలను దర్శించుకున్న బిజేపి చంద్రశేఖర్

మడకశిర డిసెంబర్ 19 ప్రభాతవార్త


ప్రత్యేక పూజలలో పాల్గొన్న చంద్రశేఖర్ కుటుంబసభ్యులు

మండల పరిధిలోని భక్తరపల్లి, జిల్లెడగుంట గ్రామాలలో వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలను బిజెపి కిసాన్ మోర్చా రాయల సీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకొన్నారు.స్వామి వార్లకు ప్రత్యేకంగా పూజలను జరిపించారు. మహామంగలహారతి తీర్థప్రసాదాలను తీసుకొన్న అనంతరం చంద్రశేఖర్ ను ఆలయకమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు.

## రాగి పంట సాగు విస్తీర్ణాన్ని పెంచండి

### జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

గుడిబండ డిసెంబర్ 19 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

మండల పరిధిలోని మోరుబాగలు గ్రామంలో రాగిపంట సాగు విస్తీర్ణం పెంపుపై మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాగుల వలన మంచి పోషకాలు లభిస్తాయని కావున రాగి పంటను సాగు చేయాలని రైతులను కోరారు.అలాగే ప్రభుత్వం రాగి పంటకు మంచి మద్దతు ధర అందిస్తోందని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అర్జించవచ్చుని తెలిపారు.అధికారులు కూడా మంచి దిగుబడులు వచ్చే రాగి విత్తనాలను రైతులకు అందించాలని సూచించారు.అలాగే ప్రకృతి వ్యవసాయం అధికారులు పండించిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ సుబ్బారావు,ఎడిఎ కృష్ణమీనన్,సివిల్ సప్లై డిఎం అశ్వత్తనారాయణ,జడ్పిఎన్ఎఫ్ డివిజన్ ఇంచార్జ్ రమేష్, ఇంచార్జ్ తహశీల్దార్ కరుణాకర్, డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, సర్పంచ్ తిప్పేస్వామి, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్, చెరువు ఆయకట్టు అధ్యక్షుడు హనుమంతరాయప్ప, రైతు సేవ కేంద్రం అసిస్టెంట్ నరసింహమూర్తి, వీఆర్ఓ నేత్రావతి, రైతులు రాజేంద్రప్ప,బాబు, జయరామప్ప తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎండియు ఆపరేటర్ల లాగిన్లను తొలగించి డీలర్లకు న్యాయం చేయండి

### - మండల డీలర్లు విన్నపం

అమరాపురం డిసెంబర్ 19 ప్రభాతవార్త


మండల డీలర్లు దృశ్యం

మండలంలోని ఎండియు ఆపరేటర్ల లాగిన్లను ప్రభుత్వం తొలగించి రేషన్ షాప్ డీలర్లకు లాగిన్లు అందజేయాలని మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు బంగారుపాళ్యం తిప్పేస్వామి, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంత్ లు కోరారు. మండలంలోని రేషన్ షాపులకు ప్రస్తుతం గత వైకాపా ప్రభుత్వంలో నియమించిన ఎండియు ఆపరేటర్లు తంబు పెట్టనిదే లాగిన్ కావడం లేదని ప్రస్తుతం ఎండీయూ ఆపరేటర్ల లాగిన్ తొలగించి కొత్తగా ఎన్నికైన రేషన్ షాప్ డీలర్లకు లాగిన్ ఇవ్వాల్సి నదిగా మండలంలో కొత్తగా ఎంపికైన డీలర్లు అధికారులకు కోరారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా 38 రేషన్ షాపులకు గాను దాదాపు 10 మంది ఎండియు ఆపరేటర్లు రేషన్ షాపు వద్దకు వచ్చి తంబు పెట్టనిదే ఈపాస్ మిషన్ ఓపెన్ కావడం లేదని పేర్కొన్నారు. నిత్యవసర నిత్యవసర సరుకులకు వచ్చే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కూలీ పనులు చేసుకునేలో చేసుకునే కుటుంబాలు నిత్యవసర సరుకులకు వచ్చివెనుదిరిగే పరిస్థితినెలకొన్నది, ఒకఎండియుఆపరేటర్ కు నాలుగు నుంచి ఐదు షాపులు ఉండడం ద్వారా ఒక షాపుకుతంబు పెడితే మిగిలిన నాలుగు షాపులు ఓపెన్ కాక నిత్యవసర సరుకులు కోసం వచ్చిన ప్రజలువెను తిరగాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ఉన్న డీలర్ల పైన ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అనేకసార్లు మండల స్థాయి అధికారులకు విన్నవించిన కూడా ఫలితం లేకపోయింది. ప్రస్తుతం ఎండియు ఆపరేటర్లు కేవలం తంబు పెట్టడానికే 21వేలు గౌరవ వేతనాన్ని తీసుకుంటున్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించి తగు చర్యలు తీసుకొని డీలర్లకు లాగిన్ ఇచ్చి న్యాయం చేయాలని కోరుచున్నారు. లేనిచో దాదాపు 600నుండి 800రేషన్ కార్డులు కలిగినరేషన్ షాపుల డీలర్లు ఒకటి రెండు రోజుల్లో ప్రజలకు బియ్యం అందించక ఇబ్బంది పాలయ్యే అవకాశం ఉంది. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని డీలర్లకు తక్షణం ఈపాస్ లాగిన్ అందించి ప్రజలకు సక్రమంగా నిత్యవసర సరుకులు అందే విధంగా చొరవ తీసుకోవాలని మండల డీలర్లు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ ,హేమంత్ రాజ్, పులి రాజ్, కాంతరాజు, రమేష్, గోవిందప్ప,ఉమేష్, వీరభద్రప్ప, దేవరాజు, పాండురంగప్ప, రంగప్ప, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

### - ఉద్యోగుల పట్ల ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలి

సోమందేపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త

పాతపెన్షన్ విధానం ఓపిఎస్‌ను రాష్ట్రప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలని ఏపీ సిటీ ఎస్ఇఎ కార్యవర్గ సభ్యులు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పలు ప్రభుత్వపాఠశాలలో గుడిపల్లి, సోమందేపల్లి, జూలకుంట, మండ్లీ, ఈదుల బలాపురం పాఠశాలలో ఆవిర్భావ వారోత్సవాలను జరిపారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు గ్రాటిటీ మరియు కుటుంబ పెన్షన్ సాధించిపెట్టిన ఏపీ సిపిఎస్ఈఏ రుణం తీర్చుకుంటామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏడాది కాలంలోపు పరిష్కారం చూపిస్తామన్న ప్రభుత్వ పెద్దలకు కర్తవ్యాన్ని గుర్తు చేస్తూ ఈనెల 16 నుండి 21 వరకు రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఏపీ సీపీఎస్ఈఏ ఆవిర్భావ వారోత్సవాలు జరుగుతున్నామన్నారు. ఓపిఎస్ పట్ల ఉద్యోగులకు ఉన్న నిబద్ధతను ఇంటలిజెన్స్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వానికి మరో మారు తెలియజేస్తున్నామన్నారు. సిపిఎస్ రద్దయ్యేంతవరకు ప్రతి సిపిఎస్ ఉద్యోగి అలసత్వం లేకుండా పోరాటాన్ని ప్రదర్శిస్తూ ఓ పి ఎస్ ను సాధించుకుందాం అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రంగేష్ కుమార్ ,చంద్ర శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి సజ్జరాయప్ప, ట్రేజరర్ గణేష్ కుమార్, మోహన్ బాబు, నాగరాజు,చంద్రశేఖర్ రెడ్డి,వినోద్ నాయక్, రవీంద్ర, జయరాం, వెంకట్రామిరెడ్డి,నాగేశ్వర్ కుమార్,ఇలియాజ్,శ్రీధర్, జరీనా,అరుణ కుమారి, విజయలక్ష్మి, కామేశ్వరి, ప్రభావతి, సుస్మిత, స్వాతి, జలజాక్షి, జయంతి, సఫీరా మరియు మండ్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, జులుకుంట హైస్కూల్ ప్రధానోపాద్యాయులు శ్రీధర్, సీనియర్ ఉపాధ్యాయులు జవాజీనాగరాజు,శివన్న, హనుమంత రాయుడు, నరసింహ మూర్తి, శ్రీనివాసులు, సుధీర్‌రెడ్డి, గోవిందప్ప,నరసింహారావు,రాజేశ్వరి పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులు రైతులకు ఎంతో ఉపయోగం

కనగానపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త


మాట్లాడుతున్న తహసిల్దార్ జీ.వి. ప్రసాద్

మండల పరిధిలోని నరసంపల్లి గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని తహసిల్దార్ జీ.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ జీ.వి. ప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు ఉన్న రైతులకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఈ అవకాశాన్ని పొలాల సమస్యలు ఉన్న రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వారికి తెలియజేశారు. అనంతరం రైతుల నుండి స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కరుణాకర్, ఆర్ఐ సరళ గ్రామ సర్వేయర్ అద్ర నాగార్జున, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పుండరీ కాక్ష రెడ్డి, వీఆర్వో పెద్దన్న, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మౌలిక వసతులపై ఆరాతీసిన ఎంపిడిఓ

ధర్మవరం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త


పరిసరాలపై మాట్లాడుతున్న ఎంపిడిఓ సాయి మనోహర్

ధర్మవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆసుపత్రిలో మౌలిక వసతుల పై ఎంపిడిఓ సాయి మనోహర్ ఆరాదీశారు. కార్యాలయ ఆవరణంలో గురువారం తమ సిబ్బందితో కలిసి ఆరాధిస్తున్న క్రమంలో ఆవరణంలో సిబ్బంది ఇతర వ్యక్తులు ఎక్కడపడితే అక్కడ ధూమపానం, మలవిసర్జన, సిగరెట్లు, కార్యాలయ ఆవరణంలో పడి వేయడంతో అక్కడ సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకూడదని అక్కడ పని చేసే సిబ్బందికి తెలియజేశారు. కార్యాలయం ఆవరణంలో గడ్డి మొక్కలు చెత్తా చెదారాన్ని తొలగించి కార్యాలయ ఆవరణాన్ని శుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. కార్యాలయం సిబ్బందికి స్త్రీలకు, పురుషులకు, ప్రత్యేక బాత్రూములపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారితో ఏపిఓతో కలిసి చర్చించారు. కార్యాలయానికి పని నిమిత ం ఇతర ప్రాంతాల ను ంచి వచ్చే గ్రామస్తులకు బాత్రూం సౌకర్యాలను కల్పించే విధంగా ఆయన పరిశీలించారు. ఈ పరిశీలనలో ఆర్‌డబ్ల్యూఎస్ వెంకటేశ్వర్లు, ఏపిఓ అనిల్‌కుమార్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, ఈసీ అరుణ, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## పార్టీ ఐక్యత కోసం దృష్టి సారించాలి

### - వైయస్ జగన్ కోరిన వైసీపీ సీనియర్ నాయకుడు జయశంకర్ రెడ్డి

పెనుకొండ డిసెంబర్ 19 ప్రభాతవార్త


మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసి పార్టీ సమస్యలను వివరిస్తున్న వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు వైశాలి జయశంకర్ రెడ్డి

పెనుకొండ నియోజకవర్గంలో వైసీపీ పార్టీలో అంతర్గత కలహాలు ఉన్నాయని పార్టీలో ఐక్యత కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టి సారించాలని నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకులు వైశాలి జయశంకర్ రెడ్డి కోరారు. గురువారం ఆయన తాడేపల్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నివాసంలో కలిసి విన్నవించారు. నియోజకవర్గంలో మాజీ మంత్రి మాల గుండ్లశంకర్ నారాయణ మరో మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ రెడ్డి మధ్య ఐక్యత భావం కురవడిందని ఆయన మాజీ సీఎంకు విన్నవించారు అదేవిధంగా పార్టీలో వర్గ విభేదాలు వల్ల పార్టీ ఐక్యత దెబ్బతింటుందని వివరించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం మంత్రి సవిత ఉండటం వల్ల పార్టీ నాయకులు కార్యకర్తలకు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారన్నారు. కొంతమంది ప్రత్యర్థులు వైసీపీ కార్యకర్తలను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన జగన్ దృష్టికి తీసుకెళ్లారు .వైసిపి నాయకుల వ్యాపారాలు బ్రాందీ షాపులు బార్లు నిర్వహించకుండా అడ్డుపడుతుని వివరించినట్లు ఆయన తెలిపారు. పెనుగొండ మున్సిపాలిటీ పాలకవర్గంవైసిపి పార్టీ చేతుల్లో ఉండటం వల్ల పట్టణాభివృద్ధిఅభివృద్ధి కి కొంతమంది మోకాలు అడ్డుతున్నారని ఆయన మాజీ సీఎం ముందు వాపోయారు మున్సిపాలిటీకి నిధులు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు అదేవిధంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తదనంతరం కియాఫ్యాక్టరీ ఉన్న కురబవాండ్లపల్లి గ్రామపంచాయతీని పెనుగొండ మున్సిపాలిటీ పరిధిలోనికి తీసుకురావాలని ఆయన కోరారు ఆయన విజ్ఞప్తి మాజీ సీఎం జగన్ త్వరలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని నాయకులు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని తెలియజేశారు త్వరలో నియోజకవర్గం పర్యటిస్తానని పార్టీ లో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపుతానని ఆయన తెలియజేసినట్లు జయశంకర్ రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు.

## రెవిన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం తహసిల్దార్ శ్రీధర్

పెనుకొండ డిసెంబర్ 19 ప్రభాతవార్త


సదస్సులో మాట్లాడుతున్న తహసిల్దార్ శ్రీధర్

రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తహసిల్దార్ శ్రీధర్ తెలిపారు గురువారం మండల పరిధిలోని మునిమడుగు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు వన్ బి అడంగల్ ఫ్యామిలీ సర్టిఫికెట్స్ కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు భూముల సర్వే వంటి రెవెన్యూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు భూ సమస్యల పరిష్కారం కోసం తగిన ఆధారాలు తీసుకురావాలని ఆయన తెలిపారు సదస్సులో మాజీ ఎంపీపీ వెంకటరాముడు రెవెన్యూ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా గడ్డం నారాయణ


గడ్డం నారాయణ

కనగానపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త

నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్ టి ఎఫ్ ) రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా మండలం లోని వేపకుంట గ్రామానికి చెందిన గడ్డం నారాయణను గురువారం జాతీయ అధ్యక్షులు డా. కంభా రవి బాబు,రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్ టి ఎఫ్ జనరల్ సెక్రటరీ కుంభా ఉదయకుమార్, రాయలసీమ ప్రాంతీయ ఇంచార్జి మోపూరు సూర్య ఎంపిక చేసినట్లు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈసందర్భంగా గడ్డం నారాయణ మాట్లాడుతూ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎరుకల కులస్థుల సమస్యల ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి అభివృద్ధి కోసం, నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.అనంతరం సత్య సాయి జిల్లా అధ్యక్షులు కోమేరి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గుజ్జల రామకృష్ణ, జిల్లా నాయకులు పన్నార్సు నాగరాజు గుజ్జల , తదితరులు గడ్డంనారాయణను అభినందించారు.

## అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

గుడిబండ డిసెంబర్ 19 ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో అయ్యప్ప స్వామి మాలధారులు మణికంఠ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించి భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలధారులు, భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములు భజన చేస్తున్న దృశ్యం →



## అధైర్యపడొద్దు..ప్రజల్లో ఉండి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం..!

### -పార్టీ శ్రేణులతో మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి -హాజరైన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త


సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు

ఓడిపోయామని ఎవరూ అధైర్యపడొద్దని కొత్త ఏడాది నుండి నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుదామని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, పార్టీ బాధ్యులతో గురువారం ఆయన విజయవాడ తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి అనంతపురం, సత్యసాయి జిల్లాల పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఉషశ్రీ చరణ్, ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. వీరితోపాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు హాజరయ్యారు. ఉరవకొండ మండలం నుంచి ఎంపీపీ ఎం.నరసింహులు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత భర్త, వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం.బసవరాజు, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులపై కమీషనర్ వేధింపులు మానుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గుంతకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులపై కమీషనర్ వేధింపులు మానుకోవాలని ఏఐటియుసి గౌరవాధ్యక్షులు వీరభద్రస్వామి, సిఐటియు జిల్లా నాయకులు నరసయ్యలు అన్నారు. గురువారం స్థానిక హంపిరెడ్డి భవనంలో ఇరుసంఘాల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు మూడేళ్లుగా పెండింగ్‌లో వున్న దుస్తులు, కొబ్బరినూనె, సబ్బులు ఇవ్వాలన్నారు. 2018 నుండి 2023 వరకు డిఎ అరియర్స్ ఒక్కొక్క కార్మికునికి ఎంత వుందో లెక్క చెప్పాలన్నారు. అలాగే 2024 సంబంధించి సరెండర్ లీవ్ పంపించి పెండింగ్‌లో వున్న వాటిని పూర్తి చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీష్, సాకే నాగరాజు, ఏఐటియుసి నాయకులు ఈశ్వరయ్య, వాసు, చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

గుంతకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త


ర్యాలీని ప్రారంభిస్తున్న బి.శ్రీనివాసులు

ఈ నెల 23,24 న అనంతపురంలో తలపెట్టనున్న సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి మారుతిప్రసాద్ మాట్లాడుతూ బహిరంగసభకునప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బి.శ్రీనివాసులు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాకే నాగరాజు, రమేష్, రామునాయక్, అబ్దుల్లా, జగదీష్, జాకీర్, పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగం పట్ల అవగాహన ర్యాలీ

గుత్తి, డిసెంబర్ 19 ప్రభాతవార్త


వైద్యసిబ్బంది ర్యాలీ చేస్తున్న దృశ్యం

ప్రజలు విద్యుత్ వినియోగంలో పొదుపు చిట్కాలు పాటించి విద్యుత్ ఆదా చేయాలని గురువారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ సిబ్బంది స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయం నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా గాంధీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సౌరశక్తి వినియోగం గురించి అవగాహన కల్పించారు. ఇంధన చిట్కాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇఇ రాజశేఖర్, డిఇఇ సాయిశంకర్, ఏఇలు మధుసూదన్, షఫీ, లైన్‌ఇన్‌స్పెక్టర్లు నాగేంద్రప్రసాద్, సూర్యనారాయణ, ప్రహ్లాద, కార్యాలయం సిబ్బంది, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగతనాలు నియంత్రించేందుకు గ్రామ సభ నిర్వహించిన ఎస్సై


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

డి.హీరేహాళ్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

దొంగతనాలు నియంత్రించేందుకు గ్రామంలో ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి యువకులు, ప్రజలకు గ్రామ నిర్వహించి అవగాహన కల్పించారు. గురువారం రాత్రి డి.హీరేహాళ్ మండల పరిధిలోని లింగమనహళ్లి గ్రామంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి గ్రామసభ నిర్వహించి పలు అంశాలపై వివరించారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని, హెల్మెంట్ ధరించకుండా మోటార్‌సైకిల్‌ల్లో ప్రయాణించరాదని సూచనలు చేశారు. వాహనాల చోదకులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని, త్రిబుల్ రైడింగ్ ప్రమాదమని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లి దండ్రులపైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. బాల్య వివాహాలు చేయరాదని, గ్రామంలో ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ సైబర్ క్రైమ్ నేరాల గురించి ఎస్సై అవగాహన కల్పించారు.

09ATP27_09ATP27.qxd 19-12-2024 PM 11:03 Page 1



# చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

-ఉరవకొండ రూరల్ సీఐ సయ్యద్ చిన్నగౌస్, యుపీఎస్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు -సెపక్ తక్రా ఏపీ సబ్ జూనియర్స్ బాల బాలికల జట్లకు క్రీడా దుస్తుల పంపిణీ



సెపక్ తక్రా రాష్ట్ర జట్టు క్రీడాకారులకు క్రీడాదుస్తులను పంపిణీ చేస్తున్న సీఐ సయ్యద్ చిన్నగౌస్, ఎస్ఐ పి.జనార్ధననాయుడు, అసోసియేషన్ బాధ్యులు

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు మీ సొంతమవుతుందని ఉరవకొండ రూరల్ సీఐ సయ్యద్ చిన్నగౌస్, యుపీఎస్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు, ఆర్డీటీ ఎం అండ్ డి ఆఫీసర్ క్రిష్టప్ప, సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎన్.షాహీన్, జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం కె.దావుద్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు టి.గణేష్‌బాబు



పంపిణీ చేసిన క్రీడా దుస్తుల్లో ఆంధ్రప్రదేశ్ సెపక్ తక్రా సబ్ జూనియర్స్ బాల బాలికల జట్లు

అన్నారు. సెపక్ తక్రా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్స్ బాల బాలికల జట్లకు ఉరవకొండలో జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉరవకొండ పోలీస్‌శాఖ, ఆర్డీటీ, మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల సహకారంతో 5 రోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగియగా పట్టణంలోని ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాల బాలికల జట్లలోని 20 మంది క్రీడాకారులకు క్రీడాదుస్తుల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ శిక్షణ పొందిన సెపక్ తక్రా రాష్ట్ర సబ్ జూనియర్ బాల బాలికల జట్లు ఈనెల 23 నుంచి 27 వరకు కేరళ రాష్ట్రంలోని కేసర్‌గడ్‌లో జరిగే జాతీయస్థాయిలో పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. ఇరు జట్లు శుక్రవారం ఉదయం కేరళకు బయలుదేరి వెళతాయన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ కోచ్‌లు శ్రీనివాసులు, మధు, శివ, కె.మధు, పీడీ మారుతీ ప్రసాద్, పీఈటీలు నాగరాజు, మంజునాథ్, నాగేంద్ర, రాజేష్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

-ఉరవకొండలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ నిరసన

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాంరాజ్యాంగ రూప శిల్పి రాజనీతి కోవిధుడు, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గూర్చి అనుచిత, అభ్యంతరకమైన వ్యఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ నాయకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బ్యాళ్ల శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, నాయకులు కె.రమేష్, కె.అహమ్మద్, ఎం.ఓబులేసు మాట్లాడుతూ ఈనెల 14న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానపర్చేలా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారన్నారు. కోట్లాది మంది గౌరవించే భారతదేశపు గొప్ప నాయకులలో ఒకరైన అంబేద్కర్ గురించి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా అమిత్‌షా దేశ రాజ్యాంగ పునాదులను దెబ్బతీసే ప్రయత్నం చేశారన్నారు. భారతదేశ సామాజిక సామరస్యానికి ముప్పు వాటిల్లేటువంటి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అమిత్‌షా వెంటనే తన పదవికి రాజీనామా చేసి అందబ్కేర్‌పై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

# సమస్యల పరిష్కారానికి వేదికలు ఈ సదస్సులు

అగళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు

మండలపరిధిలోని మధూడి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుబ్బారావు మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సుల పరిష్కారానికి మంచి వేదిక ఈ సదస్సులని దీనిని మండల వ్యాప్తంగా రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారని, ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రైతులు దీర్ఘకాలికంగా ఉన్న రెవెన్యూ సమస్యలపై రైతులు వినతులను సమర్పించారు. వన్‌బి, మ్యూటేషన్, పట్టాదారు పాసుపుస్తకాల కోసం విస్తీర్ణంతో తేడా, రైతు పేర్లు తప్పులుగా ఉండటం, ఒకరి భూమి ఇంకొకరు సాగు చేయడం లాంటి విషయాలపై అర్జీలను సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, కార్యదర్శి చంద్రమౌళి, సర్వేయర్ మారుతి, నాయకులు మాజీ సర్పంచు కల్లప్ప, ఆయకట్టు సంఘం అధ్యక్షులు శ్రీధర్, తిప్పేస్వామి, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి వాసి ఆకస్మిక మృతి

పెనుకొండ డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఆకస్మికంగా మృతి చెందిన రామగిరి వాసి

పట్టణ సమీపంలో తిమ్మాపురం క్రాస్ వద్ద గురువారం సాయంత్రం మండల కేంద్రమైనరామగిరికి చెందిన గుర్తుతెలియని వ్యక్తి మరణించాడు. దారిపై నడుచుకుంటూ వెళ్తూ ఆకస్మికంగా కింద పడిపోయాడు గ్రామస్తులు అతనిని దారి నుండి తీసుకొని వచ్చి పక్కన పడుకోబెట్టగా తనది రామగిరి గ్రామము అని చెప్పి ప్రాణాలు కోల్పోయాడు గ్రామస్తులు పోలీసులకు విషయం తెలపకు మృతదేహాన్ని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు ప్రతిని వయసు దాదాపు 50 సంవత్సరాలు పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పయ్యావుల శ్రీనివాసులును కలిసిన నింబగల్లు టీడీపీ నాయకులు

-గ్రామంలో వివిధ సమస్యలు పరిష్కరించాలని వినతి

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త



పయ్యావుల శ్రీనివాసులుతో నింబగల్లు టీడీపీ నాయకులు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులును గురువారం మండల పరిధిలోని నింబగల్లు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లా కేంద్రం అనంతపురం నగరంలోని రాంనగర్‌లోగల ఇంటికి వెళ్లిన నాయకులు పయ్యావుల శ్రీనివాసులుకు గ్రామంలోని వివిధ సమస్యలను వివరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ నాయకులు కొంకా చంద్రన్న, కొంకా ప్రహ్లాద, సనపరెడ్డి శివానంద, జెట్టి గోపాల్, బొల్లినేని ఆంజనేయులు, జెట్టి అన్వేష్, నేలపాటి నూతన్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

# 23న జరిగే జాతీయ రైతు దినోత్సవాన్ని జయప్రదం చేయండి

-జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త



జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

ఈనెల 23వ తేదీన జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలోని ఉరగాద్రి చౌడేశ్వరి కళ్యాణ మండపంలో జరిగే జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమాలకు రైతులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ కోరారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే రైతుల పండుగ సందర్భంగా సోమవారం ఉదయం అనంతపురం బైపాస్ రోడ్డు నుండి క్లాక్ టవర్ కూడళి గుండా ఉరగాద్రి కళ్యాణ మండపం వరకు అన్నదాత ఆనంద ర్యాలీ జరుగుతుందన్నారు. అక్కడ విజయవాడకు చెందిన రంగం ప్రజా సాంస్కృతిక వేదిక ఆర్.రాజేష్ బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, అనంతరం వ్యవసాయ ఉత్తమ రైతు, ఉత్తమ శాస్త్రవేత్త, ఉత్తమ విలేఖరి, ఉత్తమ యూట్యూబ్ ఛానల్, ఉత్తమ వాట్సాప్ అడ్మిన్, ఉత్తమ మాస పత్రిక అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. రైతు కుటుంబాల ఆరోగ్యం కోసం కిమ్స్ సవేరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎల్.వి.ప్రసాద్ కంటి వైద్య ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఆరోగ్య, కంటి వైద్య శిబిరాలు జరుగుతాయన్నారు. విశ్రాంత నిరుపేద రైతులకు వస్త్రదాన కార్యక్రమం, రైతు విశిష్టతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ జరుగుతుందని నాగమల్లి ఓబులేష్ వివరించారు.

# భూముల వివరాలు అప్డేట్ చేసి మాకు కష్టాలు దూరం చేయండి

-బూదగవి రెవెన్యూ సదస్సులో అధికారులను కోరిన గ్రామస్థులు



బూదగవి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

భూముల క్రయ విక్రయాల వివరాలను రెవెన్యూ రికార్డుల్లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేసి మీ కార్యాలయాల చుట్టూ ప్రదిక్షిణలు చేసే ఇబ్బందులను మాకు దూరం చేయాలని గ్రామస్థులు అధికారులను కోరారు. మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని పీర్ల చావిడివద్ద గురువారం తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సుకు హాజరైన పలువురు రైతులు మాట్లాడుతూ భూముల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి తెప్పించుకొని ఎప్పటికప్పుడు అప్డేట్ ఎందుకు చేయరని ప్రశ్నించారు. మా భూమిని రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి ఇంకెన్నాళ్ళు మేము మీ కార్యాలయాలు, సిబ్బంది చుట్టూ తిరగాలని ప్రశ్నించారు. రికార్డులు అప్డేట్ చేయకపోగా ఇష్టారాజ్యంగా రికార్డుల్లో వివరాలు నమోదుచేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ భూముల వివరాలు చేర్పులు, మార్పుల గురించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే వాటి గూర్చి విచారణ చేసి రికార్డుల్లో వివరాలు నమోదు చేయడం ప్రభుత్వ నిబంధనల మేరకు జరుగుతుందని తాము సొంతంగా ఎలాంటి మార్పులు చేయడం కుదరదని స్పష్టం చేశారు. ఎలాంటి తప్పులకు తావులేని స్వచ్ఛమైన భూమి రికార్డుల తయారు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాగా సదస్సులో భూమి సమస్యల పరిష్కారం కోరుతూ 18 వినతులు అధికారులకు అందాయి. ఇందులో పట్టాదారు పాసుపుస్తకాల కోసం 7, రహదారుల సమస్యలపై 3, అడంగల్ మార్పులకై 3, మిగులు భూముల సమస్యలపై 2, సబ్ డివిజన్ కోసం 3 దరఖాస్తులు అందాయని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పవన్, మండల సర్వేయర్ రత్నాకర్‌బాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, దేవాదాయశాఖ మండల ఇంచార్జ్ విజయ్‌కుమార్, వీఆర్‌ఓలు క్రిష్ణకీర్తి, ఉలిగన్న, గ్రామ సర్వేయర్ వినోద్, మాజీ ఎంపీపీ కుళ్లాయప్ప, మాజీ సర్పంచులు చిరంజీవి, బసన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ షాపుల్లో ఎలక్ట్రికల్ కాట్‌లకు సీల్ తప్పనిసరి

తూనికల కొలతల ఇన్స్పెక్టర్ శివశంకర్

అమరాపురం డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఎలక్ట్రికల్ కాట్ లను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలో రేషన్ షాప్ డీలర్లు మరియు వ్యాపార వర్గాలు ఎలక్ట్రికల్ కాట్ లకు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తూనికలు కొలతల అధికారుల పరిశీలన అనంతరం వేసే సీల్ తప్పక ఉండాలని హిందూపురం తూనికల కొలతల ఇన్స్పెక్టర్ శివశంకర్ తెలిపారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు రేషన్ షాప్ డీలర్లు మరియు వ్యాపార వర్గాలు తమ షాపుల్లోపెట్టుకునే ఎలక్ట్రికల్ కాట్ లను ఆయన పరిశీలించారు. అదేవిధంగా తూకాల్లో తేడాలు గుర్తింపు నకుగాను వేయింపు పెట్టించి సీలు వేయించారు. ప్రభుత్వ చౌక ధర డిపోల్లో ప్రజలకు అందించే నిత్యవసర సరుకులను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తూకాల్లో తేడాలు లేకుండా అందించాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమం నందు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు మరియు మండలంలోని డీలర్లు వ్యాపార వర్గాలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి గ్రామస్తుల ఆర్థికసాయం

గుంతకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త





మృతురాలి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని పులగుట్టపల్లి పెద్దతాండాకు చెందిన కమలేనాయక్ భార్య కమలమ్మ బుధవారం గుండెపోటుతో మృతి చెందింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో దహన సంస్కారాలు సైతం చేయలేకపోయారు. విషయం తెలుసుకున్న విశ్రాంత అధికారి ఎన్.వెంకటేష్‌నాయక్, రైల్వే, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు చక్రినాయక్, మునేనాయక్, గోవిందనాయక్, గ్రామపెద్దలు దహన సంస్కారాల నిమిత్తం 22,500 రూపాయలను కుటుంబసభ్యులకు అందచేశారు.

# అనాధ మహిళా మృతదేహాలకు అంతిమసంస్కారాలు





మృతదేహాలను తరలిస్తున్న దృశ్యంన

గుంతకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

అనాధ మహిళా మృతదేహాలకు ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అంతిమసం స్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. పట్టణంలోని మిషనరీ చారిటరీలో అనాధలుగా జీవిస్తున్న సుందరి (44), రామాంజనమ్మ (73) అనే మహిళలు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయాన్ని ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్‌కు తెలియచేశారు. స్పందించిన వారు పాతగుంతకల్లు లోని హిందూ స్మశానవాటికలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్‌ఆచారి, ఆటో వేణు, చారిటరీ సిస్టర్, తదితరులు పాల్గొన్నారు.

# బాగినాయకహళ్లిలో గ్రామ రెవెన్యూ సదస్సు

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:



అర్జీలను తీసుకొంటున్న తహసీల్దార్ నాగరాజు

మండల పరిధిలోని బాగినాయకహళ్లి గ్రామంలో గురువారం గ్రామ రెవెన్యూ సదస్సులను తహాసీల్దార్ నాగరాజు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలను తహాసీల్దార్‌కు సమర్పించారు. జాయింట్ పట్టాదారులను సబ్ డివిజన్ కొరకు 09 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా రెవెన్యూ సదస్సులో తెలపాలని, వాటిని పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, తెదేపా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మధ్యంతర భృతి ప్రకటించాలి-ఎస్‌టియూ

డి.హీరేహాళ్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు.

ఉద్యోగ ఉపాధ్యాయుల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన నూతన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని, ఆలస్యం, అలసత్వం లేకుండా 12వ పిఆర్సికి సంబంధించిన మధ్యంతర భృతిని(ఐఆర్) ప్రకటించాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, జిల్లా కార్యదర్శి మల్లికార్జునలు డిమాండ్ చేశారు. గురువారం డి.హీరేహాళ్ మండలంలో సమస్యల సేకరణ-సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమలాపురం, మురడి, కళ్యం, హనుమాపురం, పులకుర్తి, గొడిశెలపల్లి, కొత్తగూడెం, హడిగిలి తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా 12వ పిఆర్సీలో భాగంగా మధ్యంతర భృతిని ప్రకటించి గత పిఆర్సీకి సంబంధించిన బకాయిలను, పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపిజిఎల్ఐ ఫైనల్ పేమెంట్లు, మెచ్యూర్ అయిన బాండ్ల పేమెంట్లు చెల్లించాలని కోరారు. పురపాలక ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు, జిపిఎస్ సౌకర్యం కల్పించాలని, అనంతపురం జిల్లాలో ఆగిపోయిన ఇంగ్లీష్ పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కెజిబివి ఉపాధ్యాయినులకు ఎంటిఎస్ అమలు చేస్తు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న జీఓ 117ను రద్దు చేయాలని, 3,4,5తరగతుల విలీనాన్ని రద్దు చేసి ప్రతి తరగతికి ఉపాధ్యాయుడిని కేటాయించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మధ్యమంతో పాటు తెలుగు మద్యమం కొనసాగించాలని, ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించాలని కోరారు. పాఠశాలల సమాచారం పంపడానికి వీలుగా ఉన్నత పాఠశాలలకు, స్కూల్ కాంప్లెక్స్‌కు డిజిటల్ అసిస్టెంట్‌ను కేటాయించాలని కోరారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలని, 1998-2008డిఎస్సీ ఎంటిఎస్ ఉపాధ్యాయులకు 62సంవత్సరాలు పదవీవిరమణ నేను వయస్సు, రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. విద్యారంగ, ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి. హీరేహాళ్ మండలం రాష్ట్ర కౌన్సిలర్ రంగనాథ్, ఎస్‌టియు బాధ్యులు వీరభద్రుడు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు పోగొట్టుకున్నాను దొరికితే తనకు అందించండి- రైతు విన్నపం

అమరాపురం డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన గోవిందప్ప కెంకెర గ్రామం నుండి అమరాపురం మండల కేంద్రానికి హిందూపురం నుండి వస్తున్న ఆర్టిసి బస్సులో వస్తూ పొలం రికార్డులను పొరపాటున పోగొట్టుకున్నానని తెలిపారు. ఎవరికైనా దొరికితే తనకు సెల్ ఫోన్ నెంబర్ 988 50 49166 కు సమాచారం అందించాలని రైతు గోవిందప్ప కోరారు.

# గొడవలకు దూరంగా ఉండండి...!

సమస్యలు ఉంటే మా దృష్టికి తెలపండి...!

ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు...!

ధర్మవరం రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

గొడవలకు దూరంగా ఉండి ప్రశాంతంగా జీవించాలని ధర్మవరం రూరల్ పోలీసులు వెంకట తిమ్మాపురం దర్శనమల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ధర్మవరం మండలం వెంకట తిమ్మాపురం, దర్శన మల గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభ లో ఎస్ ఐ. శ్రీనివాసులు మాట్లాడుతూ... గొడవలకు దూరంగా ఉండాలని, ఏదైనా సమస్యలు ఉంటే ఆ సమాచారాన్ని పోలీసుల దృష్టికి తీసుకురావాలని పేకాటకు దూరంగా ఉండాలని, మద్యానికి బానిస కాకూడదని అంతేకాకుండా సైబర్ క్రైమ్ పైన అవగాహన పెంచుకోవాలని ప్రజలకు సూచించడం జరిగిందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 23 వ తేది 104 ఉద్యోగులు విధుల బహిష్కరణ

- స్పందించకుంటే జనవరి 5 నుంచి సమ్మె
- ప్రభుత్వానికి 104 యూనియన్ నోటీస్

సత్య సాయి జిల్లా వైద్యము డిసెంబర్ 19 ప్రభాతవార్త

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 1వ తేదీ నుండి వైద్య సేవలకు అంతరాయం కలగకుండా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తూ వచ్చాము, అయినా ప్రభుత్వం నుండి గాని అరబిందో యాజమాన్యం నుండి గాని ఎటువంటి స్పందన రాకపోవడంతో ఈనెల 23న ఒకరోజు విధులను బహిష్కరిస్తు కార్యక్రమం చేస్తున్నాము, అప్పటికి ప్రభుత్వం గాని యాజమాన్యం గాని మా న్యాయమైన సమస్యలు పై చర్చలకు పిలిచి పరిష్కంచకపోతే జనవరి 5 తర్వాత ఎప్పుడైనా సమ్మెతో పాటు నిరసన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని, శ్రీ సత్య సాయి జిల్లా 104 ఉద్యోగుల యూనియన్ గౌరవఅధ్యక్షులు జి ఎల్ నరసింహులు, జయచంద్ర, మోహన్ బాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ 104 సర్వీసులు ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలని, తద్వారా నెలకు తక్కువ ఖర్చుతో కేవలం 50,000/ రూపాయలతో ఈ సర్వీస్ లను నిర్వహించవచ్చన్నారు. 16 సంవత్సరాల నుండి 104 సర్వీసులో పనిచేస్తున్న డిఎస్సీ ఆర్వోఆర్ (డిస్ట్రిక్ సెలెక్షన్ కమిటీ రూల్ ఆఫ్ రిజర్వేషన్) పద్ధతులు ద్వారా నియమించి సుదీర్ఘంగా సేవలందిస్తున్న 326 మంది సీనియర్ డ్రైవర్లను ఇతర వైద్య శాఖలలో కాంట్రాక్టు పద్ధతిలో నియమించాలని, అదే విధంగా 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి. 2020సం.లో విధుల్లో చేరిన డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగులకు భద్రత కల్పించి జీవో నెంబర్ 7 ప్రకారం వేతనాలు చెల్లించాలని.అరబ్బిందో యాజమాన్యం నిర్లక్షంగా వ్యవహరించి ఇవ్వకుండా ఉన్న ఇంక్రిమెంట్లు ఎరియార్ల రూపంలో ఇవ్వాలని. .పిఎఫ్ ఈఎస్ఐలు అరబిందో యాజమాన్యం వాటా యాజమాన్యమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, పి ఎఫ్ లో ఇప్పటివరకు వసూలు చేసిన యాజమాన్యం వాటా ఇప్పించాలని,జీవో నెంబర్ 44,59 ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ గతంలో పాత యాజమాన్యమే కట్టిందని గుర్తు చేస్తున్నాము,104 ఉద్యోగులుకు ప్రతి నెల సక్రమంగా జీతాలు చెల్లించాలని. వాహనల ఫిట్, ఇన్సూరెన్స్ వెంటనే చేయించాలని డిమాండ్ చేశారు.

# రైల్వే భద్రత, రైల్వే ప్రయాణికుల సురక్షిత ప్రయాణం పట్ల ప్రత్యేక దృష్టి ఉండాలి

- ప్రిన్సిపాల్ చీఫ్ రైల్వే సేఫ్టీ ఆఫీసర్ కె.వెంకటరమణారెడ్డి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చీఫ్ రైల్వే స్వేఫ్టి ఆఫీసర్ కె.వెంకటరమణారెడ్డి

ధర్మవరం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రైల్వే భద్రత తదుపరి రైల్వే ప్రయాణికుల సురక్షిత ప్రయాణం పట్ల ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక దృష్టిని సాధించాలని ప్రిన్సిపల్ రైల్వే సేఫ్టీ అధికారి కె.వెంకట రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆకస్మికంగా ధర్మవరం రైల్వే స్టేషన్, వివిధ విభాగాల కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా ధర్మవరం రైల్వే స్టేషన్ సేఫ్టీ ఆడిట్‌ను కూడా తనిఖీ చేశారు. తదుపరి రైల్వే పట్టాలపై రైల్వే ట్రాకర్ కూడా పరిశీలించారు. యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైను, మెడికల్ రిలీఫ్ ట్రైన్‌ను పరిశీలిస్తూ, ప్రతి ఒక్క అధికారి ప్రమాదం జరిగినప్పుడు వెనువెంటనే ఆదుకునే విధంగా ఉండాలని తెలియజేశారు. తదుపరి గొల్లపల్లి రైల్వే గేటును తనిఖీ చేస్తూ అక్కడ గేట్ మెన్‌కు తగిన సలహాలు, సూచనలను ఇచ్చారు. క్రూలాబీలు, వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలపై వారు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం గుంతకల్లు సుధాకర్, చీఫ్‌ట్రాఫిక్ మేనేజర్ రవిచంద్రన్, స్టేషన్ మాస్టర్ నరసింహనాయుడు, ఆర్పిఎఫ్ సిఐ బోయ కుమార్, రైల్వే డివిజన్‌లోని అన్ని విభాగాల సూపర్‌వైజర్లు, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్తూరు గ్రామ దేవాలయం అర్చకునికి న్యాయం చేయాలి

విడపనకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఆవేదన వ్యక్తం చేస్తున్న అర్చకుడు రాజన్నస్వామి

మండలంలోని పాల్తూరు గ్రామంలోని శ్రీరామేశ్వర, బసవేశ్వరస్వామి దేవాలయం అర్చకత్వం వంశపారంపర్యంగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ దేవాలయంలో అర్చకునిగా పనిచేస్తున్న ఎం.రాజన్నస్వామిని గత సంవత్సరం ఎటువంటి కారణం చూపించకుండా అర్చకత్వం నుండి తొలగించడం కలకలం రేకెత్తిస్తోంది. రాజన్నస్వామి తన కుటుంబం తరతరాలుగా ఈ దేవాలయంలో అర్చకులుగా పనిచేస్తున్నారని తన పేరును వంశపారంపర్య అర్చకుల జాబితాలో చేర్చాలని దేవాలయశాఖను కోరుతున్నారు. ఆయన తన వాదనకు ఆధారంగా దేవాలయం భూములను సాగు చేసుకున్నందుకు గాను దేవాదాయశాఖకు చెల్లించిన గుతన రశీదులను అధికారులకు సమర్పించారు. రాజన్నస్వామి తనపై తీసుకున్న నిర్ణయంపై అన్యాయం జరిగిందని ఆరోపిస్తున్నారు. దేవాదాయశాఖ అధికారులకు ఎన్నిమార్లు అర్జీలు పెట్టుకున్నప్పటికి తనకు న్యాయం జరగలేదని వాపోయారు. ఈ విషయంలో దేవాదాయశాఖ అధికారులు స్పందించి రాజన్నస్వామికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. దేవాలయ అర్చకులకు వంశపారంపర్య హక్కులు వున్నప్పటికి అధికార దుర్వినియోగం వల్ల అనేక మంది అర్చకులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సమాజ సేవకులు డిమాండ్ చేస్తున్నారు. పాల్తూరు గ్రామదేవాలయం అర్చకునిగా పనిచేస్తున్న రాజన్నస్వామికి జరిగిన అన్యాయం రాష్ట్రంలోని ఇతర దేవాలయాల అర్చకులకు హెచ్చరికగా నిలుస్తోంది. దేవాదాయశాఖ అధికారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి రాజన్నస్వామికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

